ఆశీష్ రాయిచూర్




ఆశీష్ రాయిచూర్

ఉచిత పంపిణీ కోసం మాత్రమే

ఆల్ పీపుల్స్ చర్చ్ & వరల్డ్ re ట్రీచ్, బెంగళూరు, ఇండియా ముద్రించి పంపిణీ చేసింది.

మొదటి ఎడిషన్ ముద్రించబడింది: జనవరి 2013

తెలుగు అనువాదం - డిజిటల్ విడుదల అక్టోబర్ 2020

Contact Information:
All Peoples Church & World Outreach,
# 319, 2nd Floor, 7th Main, HRBR Layout, 2nd Block, Kalyan Nagar, Bangalore 560043 Karnataka, INDIA

Phone: +91-80-25452617
Email: bookrequest@apcwo.org
Website: **apcwo.org**

Unless otherwise indicated, all Scripture quotations are taken from the Holy Bible, New King James Version. Copyright © 1982 by Thomas Nelson, Inc., Used by permission. All rights reserved.

Biblical definitions, Hebrew and Greek words and their meanings are drawn from the following resources:

Thayer's Greek Definitions. Published in 1886, 1889; public domain.

Strong's Hebrew and Greek Dictionaries, Strong's Exhaustive Concordance by James Strong, S.T.D., LL.D. Published in 1890; public domain.

Vine's Complete Expository Dictionary of Old and New Testament Words, © 1984, 1996, Thomas Nelson, Inc., Nashville, TN.

ఆర్థిక భాగస్వామ్యం

మా ఈ ప్రచురణలను ఆల్ పీపుల్స్ చర్చ్ సభ్యుల, భాగస్వాముల, స్నేహితుల ఆర్థిక సహకారంతో ముద్రించి ఉచితంగా పంపిణీ చేయడం సాధ్యపడుతున్నది. ఈ ప్రచురణ ద్వారా మీరు మేలు పొందినట్లయితే ఆల్ పీపుల్స్ చర్చ్ ద్వారా ప్రచురితమౌతున్న ఈ పుస్తకాల ముద్రణ, పంపిణీ కోసం ఆర్థికంగా సహకరించి తోడ్పడవలసిందిగా మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. మీ విరాళాలు ఏ విధంగా ఇవ్వాలి అని తెలుసుకోడానికి apcwo.org/give వెబ్‌సైట్ చూడండి. లేక, ఈ పుస్తకం చివరిలో "ఆల్ పీపుల్స్ చర్చ్‌తో భాగస్వామ్యం" అనే పేజీ చూడండి. కృతజ్ఞతలు !

మెయిలింగ్ జాబితా

ఆల్ పీపుల్స్ చర్చ్ నుండి ఉచిత పుస్తకాలు విడుదలైనప్పుడు తెలియజేయడానికి, మీరు apcwo.org వద్ద మా మెయిలింగ్ జాబితాకు చందా పొందవచ్చు

# దైవ కృప

# విషయసూచిక

1. దైవ కృప అంటే ఏమిటి? ........ 1
2. మనమీద దైవకృప ఉన్నప్పుడు ఏం జరుగుతుంది? ........ 6
3. మనమీదకు దైవకృప రావడానికి గల కారణాలు ........ 8

# 1. దైవ కృప అంటే ఏమిటి?

దైవకృప అంటే దేవుడు తన ప్రజల కనుగ్రహించేదని చెప్పవచ్చు. ఇది ఆయన మనకనుగ్రహించే ఆశీర్వాదాల్లో ఒకటి. దైవకృప అంటే ఏమిటో, మన జీవితాల్లోకి దైవకృప ఏమి తెస్తుందో, దైవకృపను పొందడానికి మనం ఏమి చేయవలసి ఉన్నామో ఈ సరళమైన అధ్యయనంలో మనం అన్వేషించుదాం.

- దైవకృప అంటే ఏమిటి?
- మనమీద దైవకృప ఉన్నప్పుడు ఏం జరుగుతుంది?
- మనమీదకు దైవ కృప రావడానికి గల కారణాలేమిటి?

దైవకృప దేవుడు ఒక వ్యక్తి కనుగ్రహించే ఉచితమైన ఈవి, ఆయన కృప చూపినప్పుడు ఆ వ్యక్తి విషయంలో ప్రమేయం కల్పించుకొని అతనికి ప్రాబల్యాన్నిస్తాడు, ప్రజలకు ప్రదేశాలకు దగ్గర చేస్తాడు, అసాధారణమైన అవకాశాలనిస్తాడు, హెచ్చిస్తాడు, దైవికమైన సహాయాన్నందిస్తాడు.

దేవుడు పక్షపాతి కాడని బైబిల్ తెలియజేస్తుంది (రోమా 2:11-12; అపొ.కా.10:34).

**రోమా 2:11**
**దేవునికి పక్షపాతము లేదు.**

**కీర్తనలు 34:8**
**యెహోవా ఉత్తముడని రుచి చూచి తెలిసికొనుడి ఆయనను ఆశ్రయించు నరుడు ధన్యుడు**

**అపొ.కా. 10:34**
**దేవుడు పక్షపాతి కాడని నిజముగా గ్రహించియున్నాను.**

దేవుడు అందరినీ సమానంగానే ప్రేమిస్తున్నాడు, ఆయన పక్షపాతం చూపించడు. అయినా, ఆయన జరిగించే కార్యాల్లో మానవ ప్రపంచంలో కొందరు వ్యక్తుల పట్ల లేదా కొన్ని మానవసమాజాల పట్ల కొన్ని ప్రత్యేక సమయాల్లో, కొన్ని ప్రత్యేక కాలాల్లో లేదా మానవ జీవితాల్లో కొన్నిసార్లు ప్రత్యేక సందర్భాల్లో తన కృపను చూపిస్తుంటాడు. మనం దేవునినుండి కృప పొందేలా ఈ విషయం గురించే మీరు తెలుసుకోవాలని నేను కోరుకుంటున్నాను.

## మనుషుల మీదకు దైవకృప వచ్చిన సందర్భాలు

### నెహెమ్యా

దైవకృప పొందినవారిలో ఒక ఉదాహరణ నెహెమ్యా. యెరూషలేము మీదకు దాడిచేసి దాన్ని జయించిన బబులోను రాజైన నెబుకద్నెజరు వృత్తాంతాన్ని బైబిల్ తెలియజేస్తుంది (నెహెమ్యా 1,2). నెబుకద్నెజరు దేవాలయాన్ని పట్టణ ప్రాకారాల్ని ధ్వంసం చేసి, అనేకమంది ప్రజల్ని బబులోను చెరలోకి తీసుకొనిపెళ్లాడు. చరిత్రలో చాలా సంఘటనలు జరిగాయి. బబులోను సామ్రాజ్యం పారసీకుల వశమైంది. ఇది జరిగిన కాలంలో దేవుని ప్రజలు ఇంకా చెరలోనే ఉన్నారు, నెహెమ్యా రాజాస్థానంలో రాజుకు గిన్నె అందించే ఉద్యోగిగా ఉన్నాడు. రాజు ఏ పానీయాన్ని సేవించాలనుకుంటాడో ఆ పానీయాన్ని నెహెమ్యా రాజుకు అందించాలి. యెరూషలేములో జరిగిన సంఘటనల గురించి రాజభవనంలో ఉన్న నెహెమ్యాకు సమాచారం అందింది. అతని హృదయం దుఃఖమయమైంది, యెరూషలేము విషయంలో తాను ఏదో ఒకటి చేయాల్సిందే అనే తలంపు అతని హృదయంలో కలిగింది. “నేను యెరూషలేముకు వెళ్లి పట్టణప్రాకారాల్ని మళ్లీ నిర్మించాలి” అని నెహెమ్యా తనలో తాను అనుకున్నాడు, అది నెరవేరాలని ప్రార్థించడం మొదలుపెట్టాడు.

**నెహెమ్యా 1:11**

**యెహోవా, చెవియొగ్గి నీ దాసుడనైన నా మొఱ్ఱను, నీ నామమును భయభక్తులతో ఘనపరచుటయందు ఆనందించు నీ దాసుల మొఱ్ఱను ఆలకించి, ఈ దినమందు నీ దాసుని ఆలోచన సఫలపరచి, ఈ మనుష్యుడు నాయందు దయచూపునట్లు అనుగ్రహించుమని నిన్ను బతిమాలుకొనుచున్నాను అని ప్రార్థించితిని. నేను రాజునకు గిన్నె అందించువాడనై యుంటిని.**

రాజు తనమీద దయ చూపించేలా చేయాలని నెహెమ్యా దేవుణ్ణి ప్రార్థించి వేడుకున్నాడు. ఇది దైవకృప కొరకు ప్రార్థన. రెండు రోజుల తర్వాత నెహెమ్యా రాజభవనానికి వెళ్లాడు.

**నెహెమ్యా 2:1-8**

**1 అటు తరువాత అర్తహషస్త రాజు ఏలుబడి కాలమున ఇరువదియవ సంవత్సరములో నీసాను మాసమందు రాజు ద్రాక్షారసము త్రాగవలెనని చూచుచుండగా నేను ద్రాక్షారసము తీసికొని రాజునకు అందించితిని. అంతకు పూర్వము నేనెన్నడును అతని యెదుట విచారముగా ఉండలేదు.**

**2 కాగా రాజు –నీకు వ్యాధిలేదు గదా, నీ ముఖము విచారముగా ఉన్నదేమి? నీ హృదయదుఃఖము చేతనే అది కలిగినదని నాతో అనగా**

**3 నేను మిగుల భయపడి –రాజు చిరంజీవి యగును గాక, నా పితరుల సమాధులుండు పట్టణము పాడై పోయి, దాని గుమ్మములును అగ్నిచేత కాల్చబడి యుండగా నాకు దుఃఖముఖము లేకపోవునా అని రాజుతో అంటిని.**

**4 అప్పుడు రాజు –ఏమి కావలసి నీవు మనవి చేయుచున్నావని నన్నడుగగా, నేను ఆకాశమందలి దేవునికి ప్రార్థన చేసి**

**5 రాజుతో –నీ సముఖమందు నేను దయపొందిన యెడల, నా పితరుల సమాధులుండు పట్టణమును తిరిగి కట్టునట్లుగా నన్ను యూదా దేశమునకు పంపుడని వేడుకొనుచున్నానని నేను మనవి చేసితిని.**

**6 అందుకు రాజు రాణి తనయొద్ద కూర్చునియుండగా –నీ ప్రయాణము ఎన్ని దినములు పట్టును? నీవు ఎప్పుడు తిరిగి వచ్చెదవని అడిగెను. నేను ఇంతకాలమని చెప్పినప్పుడు రాజు నన్ను పంపుటకు చిత్తము గల వాడాయెను.**

**7 ఇదియుగాక రాజుతో నేనిట్లంటిని –రాజున కనుకూలమైతే యూదా దేశమున నేను చేరువరకు నన్ను దాటించునట్లుగా నది యవతలనున్న అధికారులకు తాకీదులను,**
**8 పట్టణ ప్రాకారమునకును, మందిరముతో సంబంధించిన కోటగుమ్మములకును, నేను ప్రవేశింపబోవు ఇంటికిని, దూలములు ధ్రానులు ఇచ్చునట్లుగా రాజుగారి అడవులను కాయు ఆసాపునకును ఒక తాకీదును ఇయ్యుడని అడిగితిని; ఆలాగు నాకు తోడుగా ఉండి నాకు కృపచూపుచున్న నా దేవుని కరుణాహస్తము కొలది రాజు నా మనవి ఆలకించెను.**

నెహెమ్యా రాజును ఏమి అడిగి ఉంటాడో ప్రయత్నించండి. రాజును వ్యతిరేకించేవారి దగ్గరకు తాను వెళ్లాలనుకుంటున్నానని, రాజుకు వ్యతిరేకంగా వారు బలమైనవారుగా ఉండడానికి వారికి సహాయం చేయాలనుకుంటున్నానని నెహెమ్యా రాజుకు తెలియజేశాడు, అప్పటి కాలంలో పట్టణప్రాకారాలు పట్టణాన్ని కాపాడే ముఖ్యమైన స్థానాలు. వారు బలమైన గోడలు నిర్మించుకున్నట్లయితే శత్రువుకు వ్యతిరేకంగా వారు పోరాడగలరు. ఇలా విజ్ఞప్తి చేయడం నెహెమ్యా చేసిన సాహసమైన కార్యం, అయినా రాజు నెహెమ్యా విజ్ఞప్తిని మన్నించాడు. నెహెమ్యా గొప్ప రాజకీయవేత్త కాదని, అతను కేవలం రాజభవనంలో ఒక ఉద్యోగి మాత్రమే అనే విషయాన్ని గుర్తుంచుకోండి. *నాకు కృపచూపుచున్న నా దేవుని కరుణాహస్తముకొలది రాజు నా మనవి ఆలకించెను* అని నెహెమ్యా సంగ్రహంగా చెబుతున్నాడు (నెహెమ్యా 2:8). దేవుని హస్తం తనమీద ఉండడం వలన రాజు ఈ విజ్ఞప్తులన్నిటిని మన్నించాడని నెహెమ్యా ప్రకటించాడు. నెహెమ్యా యెరూషలేముకు తిరిగి వెళ్లి, ప్రజలు తామున్న దుస్థితిని చూడాలని, యెరూషలేము ఎలా పాడైపోయిందో చూడాలని వారికి మనవి చేశాడు.

**నెహెమ్యా 2:18**
**ఇదియుగాక నాకు సహాయము చేయు దేవుని కరుణాహస్తమును గూర్చియు, రాజు నాకు సెలవిచ్చిన మాటలన్నియు నేను వారితో చెప్పితిని. అందుకు వారు –మనము కట్టుటకు పూనుకొందము రండని చెప్పి యీ మంచి కార్యము చేయుటకై బలము తెచ్చుకొనిరి.**

నెహెమ్యా ఈ విధంగా దైవకృపను పొందడం మాత్రమే కాదు, తాను పొందిన దైవకృప గురించి ఇతరులకు ప్రకటించాడు. కాబట్టి అక్కడ నిజంగా జరిగినదేమిటంటే నెహెమ్యా దైవకృపను పొందడం చూచి ప్రజలు అతని వైపు ఆకర్షితులయ్యారు. వారు నెహెమ్యాతో కలిసి, అతని కర్తవ్యంలో పాలుపంచు కోవాలను కున్నారు! నేడు కూడా మీ పట్ల, నా పట్ల దైవకృప చేయగల కార్యం కచ్చితంగా ఇదే!

నెహెమ్యా దైవకృపలో నడిచాడు, ఇది ప్రజల హృదయాల్లో ధైర్యాన్ని నింపింది, తమను వ్యతిరేకించేవారి మధ్య వారున్నప్పటికీ, తమను వ్యతిరేకించేవారితోనే ధైర్యంగా *"ఆకాశమందు నివాసియై దేవుడు తానే మా యత్నమును సఫలము చేయును గనుక ఆయన దాసులమైన మేము కట్టుటకు పూనుకొనుచున్నాము"* అని చెప్పారు (నెహెమ్యా 2:20). ఈ ప్రకారంగా, తాము దైవకృపలో ఉన్నామని తెలుసుకున్నారు, దేవుడు వారి మధ్య చేస్తున్న కార్యాన్ని గుర్తించారు. దేవుని కరుణాహస్తం వారిమీద ఉందని వారు నమ్మారు, ప్రజలు ఏం చెబుతున్నప్పటికీ, వారు పునర్నిర్మించడానికే నిర్ణయించుకున్నారు.

## యోసేపు

యోసేపు వృత్తాంతం గురించి ఆదికాండము అధ్యాయం-39 తెలియజేస్తుంది, యోసేపును అతని అన్నలు అమ్మివేశారు, యోసేపు ఐగుప్తులో ఒక బానిసగా పోతీఫరు ఇంటిలో పనిచేశాడు, ఆ తర్వాత చెరసాలలో వేయబడ్డాడు.

**ఆది 39:21-22**

**21 అయితే యెహోవా యోసేపునకు తోడైయుండి, అతనియందు కనికరపడి అతనిమీద ఆ చెరసాలయొక్క అధిపతికి కటాక్షము కలుగునట్లు చేసెను.**
**22 చెరసాల అధిపతి ఆ చెరసాలలోనున్న ఖైదీలనందరిని యోసేపుచేతి కప్పగించెను. వారక్కడ ఏమి చేసిరో అదంతయు అతడే చేయించువాడు.**

చెరసాలలో సైతం, చెరసాల అధికారి యోసేపు చేతికి అధికారాన్ని అప్పగించాడు. దైవకృప అంటే ఇదే. అధికారం చేతిలో ఉన్న యోసేపు చెరసాల నుండి బయటికి వెళ్లిపోగలడని, ఖైదీల నందరిని బయటికి పంపించి వేయగలడని చెరసాల అధికారి ఒక క్షణం సేపైనా ఆలోచించలేదు. ఒక ఖైదీ, చెరసాలలో ఉన్న ఇతర ఖైదీల మీద అధికారిగా ఉండడాన్నొకసారి ఊహించుకోండి!

**అపొ.కా.7:9-10**

**9 ఆ గోత్రకర్తలు మత్సరపడి, యోసేపును ఐగుప్తులోనికి పోవుటకు అమ్మివేసిరి గాని, దేవుడతనికి తోడై యుండి అతని శ్రమలన్నిటిలోనుండి తప్పించి**
**10 దయను జ్ఞానమును ఐగుప్తు రాజైన ఫరోయెదుట అతనికి అనుగ్రహించినందున ఫరో ఐగుప్తునకును తన యింటికంతటికిని అతనిని అధిపతిగా నియమించెను.**

దేవుడు యోసేపు మీద కృప చూపించాడు, ఖైదీగా ఉన్న యోసేపు రాత్రికి రాత్రే ఐగుప్తు దేశానికి ప్రధాని అయ్యాడు. మన జీవితాల్లో కూడా దైవకృప చేసేది ఇదే. ఒక్క క్షణంలో అన్నీ మారిపోగలవు.

## ఐగుప్తులో ఇశ్రాయేలు ప్రజలు

ఇశ్రాయేలీయులు ఐగుప్తులో 400 సంవత్సరాలపాటు దాసులుగా ఉన్నారు. మోషే తన పని ప్రారంభించే ముందు దేవుడతనితో మాట్లాడి ఇలా చెప్పాడు: *"నేను ఈ జనులయెడల ఐగుప్తీయులకు కటాక్షము కలుగ జేసెదను గనుక మీరు వెళ్లునప్పుడు వట్టిచేతులతో వెళ్లరు. ప్రతి స్త్రీయు తన పొరుగుదానిని తన యింట నుండు దానిని వెండినగలను బంగారునగలను వస్త్రములను ఇమ్మని అడిగి తీసికొని, మీరు వాటిని మీ కుమారులకును మీ కుమార్తెలకును ధరింపచేసి ఐగుప్తీయులను దోచుకొందురనెను"* (నిర్గమ 3:21-22). ఐగుప్తీయులు ఇశ్రాయేలీయుల పట్ల దయచూపేలా చేస్తానని దేవుడు మోషేతో చెబుతున్నాడు – ఇన్ని

సంవత్స రాలుగా దాస్యంలో ఉంచిన ఐగుప్తీయులే ఇప్పుడు ఇశ్రాయేలీయుల మీద దయచూపిస్తున్నారు. ఇశ్రాయేలీయులు ఐగుప్తునుండి బయటికి వెళ్లే సమయం వచ్చినప్పుడు, వారిని మోషే వాగ్దానదేశంలోకి నడిపించేలా చేస్తానని దేవుడు మోషేతో చెబుతున్నాడు. తన కృప ఇశ్రాయేలీయుల మీద ఉన్నందున వారు వట్టిచేతులతో ఐగుప్తునుండి వెళ్లరని దేవుడు మోషేతో చెప్పాడు.

**నిర్గమ 11:3**

**యెహోవా ప్రజలయెడల ఐగుప్తీయులకు కటాక్షము కలుగజేసెను; అదిగాక ఐగుప్తుదేశములో మోషే అను మనుష్యుడు ఫరో సేవకుల దృష్టికిని ప్రజల దృష్టికిని మిక్కిలి గొప్పవాడాయెను.**

హటాత్తుగా ఇశ్రాయేలీయుల పట్ల ఐగుప్తీయుల అభిప్రాయాలు, దృక్పథాలు మారిపోయాయి, ఇశ్రాయేలీయుల్ని వారు ఏం చేయాలనుకున్నారో ఆ ఆలోచనలన్నీ మారిపోయాయి. యెహోవా ఐగుప్తీయుల యెదుట ఇశ్రాయేలీయుల మీద తన కృప చూపించాడు. అంతా మారిపోయింది!

**నిర్గమ 12:35-37**

**35 ఇశ్రాయేలీయులు మోషే మాటచొప్పున చేసి ఐగుప్తీయుల యొద్ద వెండి నగలను బంగారు నగలను వస్త్రములను అడిగి తీసికొనిరి.**
**36 యెహోవా ప్రజల యెడల ఐగుప్తీయులకు కటాక్షము కలుగజేసెను గనుక వారు వారికి కావలసిన వాటిని ఇచ్చిరి. అట్లు వారు ఐగుప్తీయులను దోచుకొనిరి.**
**37 అప్పుడు ఇశ్రాయేలీయులు రామసేసునుండి సుక్కోతుకు ప్రయాణమైపోయిరి వారు పిల్లలు గాక కాల్బలము ఆరు లక్షల వీరులు.**

ఐగుప్తీయుల యెదుట ఇశ్రాయేలీయుల మీద దైవకృప ఉన్నందున ఇశ్రాయేలీయులు అడిగినవన్నీ ఐగుప్తీయులు వారికిచ్చారు. ఈ ప్రకారంగా ఇశ్రాయేలీయులు అక్షరాలా ఐగుప్తీయుల్ని దోచుకున్నారు. మీ ఇంట్లో పని చేసే "పనిపిల్ల" మీ బంగారునగల్ని మీ విలువైన బట్టల్ని ఇవ్వమని అడిగే దృశ్యాన్నొకసారి ఊహించుకోండి. ఆమెకు మతి చలించిందని మీరనుకోవచ్చు. 400 సంవత్సరాల దాస్యం తర్వాత ఇశ్రాయేలీయులు ఐగుప్తీయుల్ని అడిగింది కచ్చితంగా ఇదే. దైవకృప ఉన్నందున సంపద చేతులు మారింది – ఐగుప్తీయుల సంపద ఇశ్రాయేలీయుల చేతుల్లోకి వచ్చింది. ఇదంతా రాత్రికి రాత్రే జరిగింది.

నేడు కూడా దేవుడు మీ పట్ల నా పట్ల ఏమి చేయగలడో నమ్ముతారా? మీ జీవితంలోను నా జీవితంలోను దేవుడు తన కృపను చూపించే సమయాలుంటాయని మీరు నమ్ముతారా? దేవుడు చేయగలడని నేను నమ్ముతాను! కాలాలు మారిపోయాయి. ప్రజలు మారిపోయారు. అయితే మన దేవుడు తన ప్రజలమీద తన కృపను చూపిస్తూనే ఉన్నాడు. దేవుడు తన ప్రజల్ని కనికరిస్తూనే ఉన్నాడు కాబట్టే సాధారణంగా జరగవు అనుకున్నవన్నీ జరుగుతున్నాయి.

# 2. మనమీద దైవకృప ఉన్నప్పుడు ఏం జరుగుతుంది?

## ప్రజలు ప్రభావితులవుతారు

దైవకృప ప్రజలు మనపట్ల ప్రభావితులయ్యేలా చేస్తుంది. నెహెమ్యా ఒక అనామకుడు. యోసేపు ఒక ఖైదీ. ఇశ్రాయేలీయులు బానిసలు. అయితే దైవకృప వారిమీద ఉన్నప్పుడు ఇతరులు వారిపట్ల ప్రభావితు లయ్యారు. తమమీద ఇతరులు దయచూపించేలా వారు మాట్లాడగలిగారు, పనిచేయగలిగారు.

## ప్రజల్ని కలుసుకొనగలరు, సమీపించలేని చోట్లకు వెళ్లగలరు

దేవుడు తన ప్రజలమీద తన కృపచూపించి వారు కలుసుకొనలేనివారిని కలుసుకొనేలా, సమీపించలేని చోట్లకు వెళ్లగలిగేలా చేయగలడు. మనం సరైన మనుషుల్ని కలుసుకొనేలా, సరైన చోట్లకు వెళ్లగలిగేలా, పొంద వలసినవాటిని పొందగలిగేలా హఠాత్తుగా దేవుడు మన జీవితాలమీద తన కృప చూపించగలడు.

## అసాధారణమైన అవకాశాలు

దైవకృప అసాధారణమైన అవకాశాలు కలిగేలా కూడా చేస్తుంది – ఇతరులకు లేని అవకాశాల్ని – మన జీవితాల్లో.

## దైవకృప హెచ్చింపు నిస్తుంది

**కీర్తన 89:17**

**వారి బలమునకు అతిశయాస్పదము నీవే నీ దయచేతనే మా కొమ్ము హెచ్చింపబడుచున్నది.**

“కొమ్ము” అనే పదానికి “నాయకుడు” అని అర్థం. దైవకృప హెచ్చింపు నిస్తుంది.

## దైవకృప జీవాన్నిస్తుంది

దేవుడు తన కృప చూపినప్పుడు మృతతుల్యమైనది జీవానికి తిరిగి వస్తుంది. మనమీద దేవుడు తన కృపను కుమ్మరించినప్పుడు మన జీవితాల్లో పరిస్థితులు తారుమారు అవుతాయి.

**కీర్తన 30:5**

**ఆయన కోపము నిమిషమాత్రముండును ఆయన దయ ఆయుష్కాలమంతయు నిలుచును.**

**కీర్తన 30:11-12**

**11 నా అంగలార్పును నీవు నాట్యముగా మార్చియున్నావు.**

**12 నీవు నా గోనెపట్ట విడిపించి, సంతోషవస్త్రము నన్ను ధరింపజేసియున్నావు.**

# 3. మనమీదకు దైవకృప రావడానికి గల కారణాలు

ఒక వ్యక్తి జీవితం మీదకు దైవకృప రావడానికి గల కారణాలేంటి? కొంతమంది మనుషుల మీదకు కొన్ని సమయాల్లో దైవకృప ఎందుకు వస్తుంది? లేఖనాన్ని అధ్యయనం చేసినప్పుడు నేను కనుగొన్న జవాబులు కొన్ని ఇక్కడ ఉన్నాయి.

## కృపకు మనకప్పగించబడిన పనికి సంబంధం ఉంది

మనకప్పగించబడిన పనులకు దైవకృపకు ఎప్పుడూ సంబంధం ఉంటుంది. మనలో ప్రతి ఒక్కరికీ దేవుడు అప్పగించిన పని ఉంటుంది, మనం ఆ పని చేస్తున్నప్పుడు దైవకృప మనమీద ఉంటుంది. బైబిల్‌లోని కొన్ని ఉదాహరణలు:

### మరియ

**లూకా 1: 30**

**దూత మరియా, భయపడకుము; దేవునివలన నీవు కృపపొందితివి.**

మెస్సీయకు జన్మనివ్వడానికి దేవుడు ఏ కన్యనైనా ఎన్నుకొనవచ్చు. అయితే దేవుడు మరియ నెన్ను కున్నాడు. ఈ ప్రత్యేకమైన పని కోసం, అంటే మెస్సీయకు జన్మనివ్వడానికి ఆమె దేవునినుండి “కృప” పొందింది.

### యేసు

**లూకా 2:52**

**యేసు జ్ఞానమందును, వయస్సునందును, దేవుని దయయందును, మనుష్యుల దయయందును వర్ధిల్లు చుండెను.**

**నెహెమ్యా**

నెహెమ్యా ఎందుకు దైవకృప ననుభవించాడు? అతను యెరూషలేము ప్రాకారాల్ని పునర్నిర్మించాలను కుంటున్నాడు కాబట్టి దైవకృపను పొందాడు.

**యోసేపు**

యోసేపు ఎందుకు దైవకృపను పొందాడు? అతను తనకు వచ్చిన కల నెరవేరడం కోసం, తన ప్రజల్ని విడిపించడం కోసం, ప్రధాని అవడం కోసం దైవకృపను పొందాడు.

**ఎస్తేరు**

యూదు ప్రజల్ని విడిపించడం కోసం ఎస్తేరు దైవకృప పొందింది. ఎస్తేరు ఒక అనాథ యువతి, ఒక అనామకురాలిగా ఆమె జీవితం గడిచిపోయి ఉండేది. అయితే ఆమెమీదకు దైవకృప వచ్చింది. రాజైన అహష్వేరోషుకు ఆమె రాణిగా ఉండడం కోసం ఎన్నిక అయ్యింది. ఎస్తేరు సరైన సమయంలో రాజు దగ్గరికి వెళ్లి విజ్ఞప్తి చేసింది, రాజు తనయెదుట ఎస్తేరు నిలబడినది చూడడం, అతని దృష్టిలో ఆమె దయపొందడం జరిగాయి. రాజు తనచేతిలోని బంగారు రాజదండాన్ని ఆమెవైపు చాపినప్పుడు ఆమె రాజు దగ్గరకి వెళ్లి ఆ రాజదండాన్ని తాకింది. "ఎస్తేరు రాణీ, నీ కోరిక ఏమిటి? నీ విజ్ఞప్తి ఏమి? అర్ధరాజ్యం మట్టుకైనా గానీ నీకు ఇవ్వడం జరుగుతుంది" అని రాజు ఆమె నడిగాడు. ఆమె ఒక ప్రత్యేకమైన పని చేయబోతున్నది కాబట్టి ఆమె మీద దైవకృప ఉంది. ఆమె చేసే పని దేవుని ప్రజల్ని విడిపించబోతున్నదని ఆమెకు ఆ తరువాత మాత్రమే తెలిసింది.

అందుచేత, మనం మనకప్పగించబడిన పనుల్లో నిమగ్నమై ఉన్నప్పుడు, దైవకృప మనమీదకు వస్తుంది. మనం మన స్వంత పనుల్లో నిమగ్నమై ఉండడం మనల్ని దైవకృపకు అర్హుల్ని చేయదు. ఏదేమైనా, మనం దేవుని పనుల్ని చేస్తున్నప్పుడు మనం ఆయన కృపకు పాత్రులం కాగలం. మన జీవితాల్లో దేవునికార్యాల్ని నెరవేర్చాలని ఆయన కోరుకుంటున్నాడు కాబట్టి, మనమీద ఆయన తన కృపను కుమ్మరిస్తాడు. అందుకే కొన్నిసార్లు మనం ఊహించని విధంగా ద్వారాలు తెరచుకుంటాయి, మనం సమీపించలేని మనుషుల దగ్గరకు మనం వెళ్లలేని చోట్లకు మనం వెళ్లగలిగేలా అవకాశాలు కలుగుతాయి. కొన్నిసార్లు మనం ఊహించకుండానే మన చేతుల్లోకి డబ్బులు రావడం చూస్తాం. కొన్నిసార్లు మనుషులు మనకు ప్రభావితులు కావడం చూస్తాం, వారు మనతో "మేము మీ పనిలో భాగం కావాలనుకుంటున్నాం" అని మనతో చెప్పవచ్చు. దేవుడు మన జీవితాల మీద కుమ్మరించే కృప ఇదే.

అయితే మనం మనసులో గుర్తుంచుకోవలసినది కూడా ఒకటుంది, మనమీద దైవకృప ఏదో ఒక సమయంలో మటుకు మాత్రమే ఉన్నాగానీ, మనకివ్వబడిన ఆ కృప ప్రకారంగానే మన పనిని కొనసాగిస్తూ ఉండాలి, దేవుడు మన కప్పగించిన పనిని మన సహజసామర్థ్యాల్లోనే కొనసాగించడానికి మనం చేయవలసినదంతా చేస్తూనే ఉండాలి. దైవకృప ఆవరించిన సమయంలో రాజు నెహెమ్యాకు అనుమతి నిచ్చాడు. అయితే అనంతరం నెహెమ్యా తన కెదురైన ప్రతికూల పరిస్థితుల్లోను, తాను నిందలు భరించవలసి వచ్చినప్పటికీ, జనంలో అంతర్గత సమస్యలున్నప్పటికీ తన కర్తవ్యాన్ని పూర్తిచేశాడు.
మీ జీవితం మీద కుమ్మరించబడిన దైవకృపను వ్యర్థపర్చుకోవద్దు. దేవుడు సౌలుమీద కుమ్మరించిన కృపను అతను వ్యర్థపర్చుకున్నాడు, అందుచేత దేవుడు తన పనిని కొనసాగించడానికి మరొక వ్యక్తియైన దావీదు నెన్నుకున్నాడు.

**1 సమూయేలు 15:10-11,16-22**

**10 అప్పుడు యెహోవా వాక్కు సమూయేలునకు ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెను**

**11 –సౌలు నన్ను అనుసరింపక వెనుకతీసి నా ఆజ్ఞలను గైకొనపోయెను గనుక అతనిని రాజుగా నిర్ణయించి నందుకు నేను పశ్చాత్తాపపడుచున్నాను. అందుకు సమూయేలు కోపావేశుడై రాత్రి అంత యెహోవాకు మొఱ్ఱ పెట్టుచుండెను.**

**16 సమూయేలు –నీవు మాటలాడ పనిలేదు. యెహోవా రాత్రి నాతో సెలవిచ్చిన మాట నీకు తెలియజేతును వినుమని సౌలుతో అనగా, సౌలు –చెప్పుమనెను.**

**17 అందుకు సమూయేలు –నీ దృష్టికి నీవు అల్పుడవుగా ఉన్నప్పుడు ఇశ్రాయేలీయుల గోత్రములకు శిరస్సు వైతివి, యెహోవా నిన్ను ఇశ్రాయలీయుల మీద రాజుగా అభిషేకించెను.**

**18 మరియు యెహోవా నిన్ను సాగనంపి –నీవు పోయి పాపాత్ములైన అమాలేకీయులను నిర్మూలము చేయుము, వారు లయమగువరకు వారితో యుద్ధము చేయుమని సెలవియ్యగా**

**19 నీవు ఎందుచేత యెహోవా మాట వినక దోపుడు మీద ఎగబడి ఆయన దృష్టికి కీడు చేసితివనెను.**

**20 అందుకు సౌలు –ఆ మాట అనవద్దు; నేను యెహోవా మాట విని యెహోవా నన్ను పంపిన మార్గమున పోయి అమాలేకీయుల రాజైన అగగును తీసికొనివచ్చితిని గాని అమాలేకీయులను నిర్మూలము చేసితిని.**

**21 అయితే గిల్గాలులో నీ దేవుడైన యెహోవాకు బలి అర్పించుటకై జనులు శపితములగు గొఱ్ఱెలలోను ఎడ్లలోను ముఖ్యమైనవాటిని తీసికొని వచ్చితిరని సమూయేలుతో చెప్పెను.**

**22 అందుకు సమూయేలు –తాను సెలవిచ్చిన ఆజ్ఞను ఒకడు గైకొనుటవలన యెహోవా సంతోషించునట్లు, ఒకడు దహనబలులను బలులను అర్పించుటవలన ఆయన సంతోషించునా? ఆలోచించుము, బలులు అర్పించుటకంటె ఆజ్ఞను గైకొనుటయు, పొట్టేళ్ల క్రొవ్వు అర్పించుటకంటె మాట వినుటయు శ్రేష్ఠము.**

## కృప ఒక నిర్ణయ కాలానికి సంబంధించినది

**కీర్తన 102:13**

**నీవు లేచి సీయోనును కరుణించెదవు. దానిమీద దయచూపుటకు కాలము వచ్చెను నిర్ణయకాలమే వచ్చెను.**

మన జీవితాల్లో కొన్ని నిర్ణయకాలాలుంటాయి, దేవుడు ఆ యా కాలాల్లో ఏదో ఒక ప్రత్యేకమైన పని కోసం మనమీద కృపను కుమ్మరిస్తాడు. మనం ఏం చేయకపోయినప్పటికీ – మన జీవితాల మీద దైవకృప కుమ్మరించబడిన కొన్ని సందర్భాల్లో ఆ కృపనెలా అనుభవించాలో మనం కొన్నిసార్లు ఆశ్చర్యపడవచ్చు. కృపాకాలమంటే ఇదే! మన కాలాలు ఆయన చేతుల్లో ఉన్నాయి (కీర్తన 31:15).

కృప కుమ్మరించబడే నిర్ణయకాలాల మధ్యలో సిద్ధబాటు కాలాలుంటాయి, దైవకృప మనమీదకు వచ్చేలా ఇవి మనల్ని సిద్ధపరుస్తాయి. ఈ వ్యవధిలో మనకప్పగించబడిన పని పట్ల మనం నమ్మకంగా ఉండి, దాన్ని నెరవేర్చడానికి మనకివ్వబడిన కృప ప్రకారం మన సహజసామర్థ్యాల నుపయోగించాలి. మనం కృపను పొందినప్పుడు దాన్ని దుర్వినియోగం చేయకూడదు, అప్పుడు మాత్రమే దేవుడు తన కృపను మనమీద మరొకసారి కుమ్మరించగలడు.

## కృప నీతికి సంబంధించినది

**కీర్తన 5:12**
**యెహోవా, నీతిమంతులను ఆశీర్వదించువాడవు నీవే**
**కేడెముతో కప్పినట్లు నీవు వారిని దయతో కప్పెదవు**

**దానియేలు 9:23**
**నీవు బహుప్రియుడవు గనుక నీవు విజ్ఞాపనము చేయ నారంభించినప్పుడు, ఈ సంగతిని నీకు చెప్పుటకు వెళ్లవలెనని ఆజ్ఞ బయలుదేరెను; కావున ఈ సంగతిని తెలిసికొని నీకు కలిగిన దర్శనభావమును గ్రహించుము.**

**దానియేలు 10:11,19**
**11 దానియేలూ, నీవు బహుప్రియుడవు గనుక నేను నీయొద్దకు పంపబడితిని; నీవు లేచి నిలువబడి నేను నీతో చెప్పు మాటలు తెలిసికొనుమనెను. అతడీమాటలు నాతో చెప్పగా నేను వణకుచు నిలువ బడితిని.**
**19 నీకు శుభమగును గాక, ధైర్యము తెచ్చుకొమ్ము, ధైర్యము తెచ్చుకొమ్మని నాతో చెప్పెను. అతడు నాతో ఇట్లనగా నేను ధైర్యము తెచ్చుకొని –నీవు నన్ను ధైర్యపరచితివివి గనుక నా యేలినవాడవైన నీవు ఆజ్ఞ ఇమ్మని చెప్పితిని.**

కృప లేదా దయ నీతికి సంబంధించినది. నీతికోసం నిలబడినవారిలో దానియేలు గొప్ప ఉదాహరణ. దానియేలు కష్టసమయాల్లోను నీతిలో నడిచాడు. దేవుడతనిని “బహుప్రియుడవు” అని పేర్కొన్నాడు. దేవుడు నీతిమంతుల్ని ఆశీర్వదిస్తాడు. కవచంతో కప్పికట్టు ఆయన వారిచుట్టూ ఉంటాడు. కాబట్టి మనం నీతిలో నడుస్తున్నప్పుడు దైవకృప మనల్ని ఆవరించి ఉంటుంది. మన దగ్గరకు ఎవరు వచ్చినాగానీ, వారు అదృశ్యమైన కృప దగ్గరకు వచ్చినట్టు – అంటే, కృపాకవచం దగ్గరకు.

**సామెత 3:3-4**

**3 దయను సత్యమును ఎన్నడును నిన్ను విడిచి పోనియ్యకుము, వాటిని కంఠభూషణముగా ధరించుకొనుము. నీ హృదయమను పలక మీద వాటిని వ్రాసికొనుము.**

**4 అప్పుడు దేవుని దృష్టియందును మానవుల దృష్టియందును నీవు దయనొంది మంచివాడవని అనిపించుకొందువు.**

**సామెత 12:2**

**సత్పురుషునికి యెహోవా కటాక్షము చూపును దురాలోచనలు గలవాడు నేరస్థుడని ఆయన తీర్పుతీర్చును.**

మన హృదయాల్లో మనం ఈ రెండూ ఉంచుకోవాలని దేవుడు కోరుకుంటున్నాడు: మొదటిది, “దయ” – కటాక్షం లేదా కారుణ్యం అంటే ఇదే; రెండవది, “సత్యము” – చిత్తశుద్ధి, యథార్థత, నిజాయితీ. మనం ఈ రెండింటిని కలిగి ఉన్నట్లయితే, మనం దేవుని యెదుట మనుషుల యెదుట దయను పొందగలమని దేవుడు చెబుతున్నాడు. కాబట్టి మన జీవితాల్లో మనం దయను సత్యాన్ని కలిగి నడిచినప్పుడు నిజంగా అవి మన మీదకు దైవకృప వచ్చేలా చేస్తాయి.

## కృప జ్ఞానవివేకాలకు సంబంధించినది

**సామెత 8:35**

**నన్ను కనుగొనువాడు జీవమును కనుగొనును యెహోవా కటాక్షము వానికి కలుగును.**

**సామెత 13:15**

**సుబుద్ధి దయను సంపాదించును విశ్వాసఘాతకుల మార్గము కష్టము.**

**సామెత 14:35**

**బుద్ధిగల సేవకుడు రాజులకిష్టుడు అవమానకరముగా నడచువానిమీద రాజు కోపించును.**

కృప జ్ఞానవివేకాలకు సంబంధించినది. మనం జ్ఞానవివేకాలతో నడవాలని కోరుకున్నప్పుడు మనం జీవాన్ని కృపను కూడా పొందుతాయం. మనకివ్వబడినవాటిని మనం సద్వినియోగపర్చుకొనగలమని దేవునికి తెలిసి నప్పుడు ఆయన తన కృపను మన కనుగ్రహిస్తాడు. అందుచేత మనం జ్ఞానవివేకాలకు విలువ నివ్వడం నేర్చుకోవాలి, అప్పుడు మనజీవితాల్లో దైవకృపను పొందగల స్థితిలో మనం ఉండగలుగుతాం.

**కీర్తన 106:5**

**ఈ ప్రజలయందు నీకున్న దయచొప్పున నన్ను జ్ఞాపకమునకు తెచ్చుకొనుము నాకు దర్శనమిచ్చి నన్ను రక్షింపుము.**

**కీర్తన 119:58**

**కటాక్షముంచుమని నా పూర్ణహృదయముతో నిన్ను బతిమాలుకొనుచున్నాను నీవిచ్చిన మాటచొప్పున నన్ను కరుణింపుము.**

**సామెత 22:1**

**గొప్ప ఐశ్వర్యముకంటె మంచి పేరును వెండి బంగారములకంటె దయయు కోరదగినవి.**

మీరు ఈ క్రిందివాటిని చేయాలని నేను మిమ్మల్ని ప్రోత్సహిస్తున్నాను:

- దైవకృప కోసం ప్రార్థించండి
- దైవకృపను పొందే స్థితిలోకి మిమ్మల్ని మీరు ఉంచుకోండి.
- దైవకృపను పొందడానికి ఎదురుచూడండి.

మీ జీవితంలో ఆశీర్వాదకరమైన దైవకృప అద్భుతమైన కార్యాలు చేయగలదు గనక మీ పూర్ణహృదయంతో దైవకృప కోసం దేవుణ్ణి ప్రార్థించండి. మీరు డబ్బుతో కొనలేనివాటిని కృపాసమయాల్లో కృపాకాలాల్లోను పొంద గలుగుతారు. యోసేపు చెరసాలనుండి ప్రధానమంత్రి అయ్యేందుకు ఏ డబ్బు చెల్లించాడు? రాణి అయ్యేందుకు ఎస్తేరు ఏ డబ్బు చెల్లించింది? తన విన్నపాల్ని రాజు మన్నించగలిగేలా నెహెమ్యా ఏ డబ్బు చెల్లించాడు?

మీ ఉద్యోగం కావచ్చు, ఉపాధి కావచ్చు, వ్యాపారం కావచ్చు, పరిచర్య కావచ్చు, విద్యాభ్యాసం కావచ్చు, లేదా ఏ ఇతర రంగమైనా కావచ్చు– మీ జీవితం మీదకు కృపను కుమ్మరించమని దేవుణ్ణి అడగండి. మీమీద కృపను కుమ్మరించమని మీరు ప్రభువును వేడుకొనగలరు. మీమీదకు దైవకృప కుమ్మరించ బడినప్పుడు అసాధారణమైనవి సంభవిస్థాయి, అనుకోని అవకాశాలు వస్తాయి. మీ పరిస్థితులు మారిపోతాయి, ఆయన మీ దుఃఖాన్ని నాట్యంగా మారుస్తాడు.

# ప్రార్థన

*సర్వశక్తిమంతుడవైన దేవా, నేను జ్ఞానంలోను నీతిలోను నడుస్తాను. దైవకృపను పొందే స్థితిలో నన్ను నేనుంచుకుంటున్నాను, దైవకృపను పొందడానికి నేను ఎదురుచూస్తున్నాను! నిర్ణయకాలాల మధ్య ఉన్న వ్యవధిలో నీ పిలుపుపట్ల నేను నమ్మకంగా ఉంటాను. నా జీవితంలో పరిస్థితులు హఠాత్తుగా మారిపోయేలా నీవు కృపను కుమ్మరించే తదుపరి నిర్ణయకాలాన్ని వదిలిపెట్టాలని నేను కోరుకొనడంలేదు. యేసు నామంలో ప్రార్థిస్తున్నాను, ఆమేన్!*

# 4. దైవకృప పట్ల గృహనిర్వాహకత్వం

దైవకృపను పొందడం కేవలం ఆయన కృపాకార్యం. దేవుడు మనమీద కృపను విస్తరింపజేస్తాడు, మనం దైవకృపను పొందే స్థితిలో ఉంటాం. ఏదేమైనా, కృపను పొందిన తర్వాత మనం ఏం చేస్తామనేది చాలా ముఖ్యం. దేవుని ఉద్దేశాలు అంతిమంగా నెరవేరేలా ఆయన మనకప్పగించిన పనుల్లో మనం ముందుకు నడుస్తున్నట్లయితే అది దైవకృప పట్ల మన బాధ్యతనెలా నిర్వహిస్తున్నామనే విషయాన్ని తెలియజేస్తుంది. మనలో విశ్వాస్యత అల్పస్థాయిలో ఉన్నప్పటికీ మనం అధికమైన కృపను పొందుతున్నాం.

బైబిల్‌లో దైవకృప పట్ల మంచి గృహనిర్వాహకులుగా ఉన్నవారిని మనం చూస్తాం. వీరిలో కొందరు యోసేపు, దావీదు, నెహెమ్యా, మరియు ఎస్తేరు లాంటివారు. యోసేపు దైవకృపను పొంది అన్యదేశంలో ప్రధాని అయ్యాడు, దేవునిపట్ల నమ్మకంగా ఉండి తనకప్పగించనబడిన పనిని నిర్వహించాడు, పైగా తన పట్ల తప్పుచేసిన తన సోదరులపై దయ చూపించాడు కూడా.

దావీదు దైవకృపను పొంది సాధారణమైన గొఱ్ఱెలకాపరి స్థాయినుండి ఇశ్రాయేలును పరిపాలించే బలవంతుడైన రాజుగా ఎదిగాడు. దావీదు జీవితంలో కొన్ని తప్పులున్నప్పటికీ, అతను చివరివరకు యెహోవా పట్ల భయభక్తులతో నడిచి ఆయనను ప్రేమించాడు. అతను తన చుట్టూ ఉన్నవారందరిపట్ల ప్రేమాభిమానాలు చూపించి, దేవుడు తన మీద కుమ్మరించిన కృపపట్ల మంచి గృహనిర్వాహకుడుగా ఉన్నాడు.

నెహెమ్యా మరొక గొప్ప ఉదాహరణ. నెహెమ్యా యెరూషలేము ప్రాకారాల పునర్నిర్మాణాన్ని పర్యవేక్షించిన తర్వాత, అతనొక మంచి నాయకుడుగా గుర్తింపు పొందిన తర్వాత కూడా అతడు తన ఆధిక్యతలను అనుభవించడానికి నిరాకరించాడు. అతని మాటల్లోనే: *మరియు నేను యూదాదేశములో వారికి  అధికారిగా నిర్ణయింపబడినకాలము మొదలుకొని, అనగా అర్తహషస్త రాజు ఏలుబడియందు ఇరువదియవ సంవత్సరము మొదలుకొని ముప్పదిరెండవ సంవత్సరము వరకు పండ్రెండు సంవత్సరములు అధికారికి రావలసినవి నేను గాని నా బంధువులుగాని తీసికొనలేదు. అయితే నాకు ముందుగానుండిన అధికారులు జనుల యొద్దనుండి ఆహారమును ద్రాక్షారసమును నలువది తులముల వెండిని తీసికొనుచు వచ్చిరి; వారి పనివారు సహా జనులమీద భారము మోపుచు వచ్చిరి, అయితే దేవుని భయముచేత నేనాలాగున చేయ లేదు. నానిమిత్తము ప్రతి దినము ఒక యెద్దును శ్రేష్ఠమైన ఆరు గొఱ్ఱెలును సిద్ధముచేయబడెను. ఇవియుగాక కోళ్లను,*

*పదిరోజులకు ఒకమారు నానావిధమైన ద్రాక్షారసములను సిద్ధముచేసితిని. ఈ ప్రకారముగా చేసినను ఈ జనుల దాసత్వము బహు కఠినముగా ఉండినందున అధికారికి రావలసిన సొమ్మును నేను అపేక్షింప లేదు* (నెహెమ్యా 5:14-15,18).

ఎస్తేరు దైవకృపను పొంది రాణి అయ్యింది. ఆమె దేవుని ప్రజల నిమిత్తం తన ప్రాణాన్ని సైతం పణంగా పెట్టడానికి సిద్ధపడింది.

ఈ విధంగా అనేకులు తమ జీవితాల్లో దైవకృపపట్ల మంచి గృహనిర్వాహకులుగా ఉన్నారు.
ఏదేమైనా, దేవుడు వారిమీద కుమ్మరించిన కృపను వ్యర్థపర్చుకున్నవారు కూడా ఉన్నారు. రాజైన సొలొమోనుకు దేవుడు గొప్ప జ్ఞానాన్ని ఐశ్వర్యాన్ని ప్రాబల్యాన్ని శాంతి సమాధానాలను ఇచ్చాడు – అయితే అతను స్త్రీలను మోహించి దారి తప్పాడు. ఇది అత్యంత వైభవోపేతమైన ఇశ్రాయేలు రాజ్యాన్ని ముక్కలు చేసింది. యూదా రాజ్యాన్ని పరిపాలించినవారిలో హిజ్కియా ఒక మంచి రాజు, అతని కాలంలో నీతి పునరుద్ధరించ బడింది, ప్రజలు దేవునిపట్ల భయభక్తులు చూపించారు. *"యెహోవా అతనికి తోడుగా ఉండెను; తాను వెళ్లిన ప్రతిచోటనెల్ల అతడు జయముపొందెను"* (2రాజులు 18:7). దేవుడు తనకు గొప్ప విడుదలను, విజయాన్ని ఇవ్వడం అతను చూశాడు, అయినా తన పరిపాలన చివర్లో పెద్ద తప్పు చేశాడు. దేవుడు తనకు అప్పగించినదాన్ని అతను కాపాడుకోలేకపోయాడు, తదుపరి తరానికి వారసత్వంగా ఇవ్వలేకపోయాడు. చివరికి యూదా రాజ్యం పతనమైంది, యూదా ప్రజలు బబులోను చెరలోకి వెళ్లవలసి వచ్చింది (2రాజులు 20:12-20).

దేవుడు మన జీవితాలమీద కుమ్మరించిన కృపపట్ల మంచి గృహనిర్వాహకులుగా ఉండడంకొరకు మనం చేయవలసిన కొన్ని ముఖ్యమైన విషయాలున్నాయి.

## యావత్‌మహిమను దేవునికే ఇవ్వండి

**కీర్తన 115:1**

**మాకు కాదు, యెహోవా మాకు కాదు, నీ కృపాసత్యములను బట్టి నీ నామమునకే మహిమ కలుగును గాక.**

కృపను పొందినవారముగా మనం మన దృష్టిని దేవునిమీద ఉంచి ఆయననుండి మనం పొందినవాటిని బట్టి, ఆయనకు స్తుతిఘనత మహిమలను ఇవ్వాలి.

# కృప అనే ఆశీర్వాదాన్ని ఇతరులకు అందించండి

**నెహెమ్యా 8:10**

**మరియు అతడు వారితో నిట్లనెను –పదండి, క్రొవ్విన మాంసము భక్షించుడి, మధురమైనదానిన పానము చేయుడి, ఇదివరకు తమకొరకు ఏదియు సిద్ధము చేసికొననివారిని వంతులు పంపించుడి. ఏలయనగా ఈ దినము మన ప్రభువునకు ప్రతిష్ఠితమాయెను, మీరు దుఃఖపడకుడి, యెహోవాయందు ఆనందించుటవలన మీరు బలమొందుదురు.**

మనం దైవకృపను అనుభవిస్తున్నప్పుడు మన చుట్టూ ఉన్నవారికి కృపనందించాలనే విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి. మనచుట్టూ ఉన్నవారిలో కొందరు – సంఘర్షణలు సవాళ్లు అవసరాలు మొదలైన కష్టాల్లో ఉండవచ్చు. మన జీవితాల్లోని మంచిని మనం వారికి పంచాలి. దేవుడు మనల్ని ఆశీర్వదిస్తున్నాడు, కాబట్టి మనం ఇతరులకు ఆశీర్వాదంగా ఉండాలి.

# దైవకృపను దుర్వినియోగం చేయకండి

మనమీద కుమ్మరించబడిన దైవకృపపట్ల మనం విచ్చలవిడిగా ఉండకూడదు. దైవకృపను మనం వ్యర్థపర్చ కూడదు, దుర్వినియోగం చేయకూడదు. మనం ఇతరులకంటె శ్రేష్ఠమైనవారమని మనమీదకు దైవకృప రాలేదు. మనమీద దైవకృప ఉండడం దేవుడు మనల్ని ఇతరులకంటె అధికంగా ప్రేమించాడని కాదు.

## ఎదుగుతూనే ఉండండి

కృపాకాలం ఆనందించవలసిన సమయమే అయినా అది దేవునితో మన ప్రయాణంలో “విశ్రాంతి సమయం” మటుకు కాదు. మనం దేవుని సారూప్యంలోకి ఎదిగే క్రమంలో మహిమనుండి మహిమకు ఎదగాలని దేవుడు కోరుకుంటున్నాడు. ప్రతి కృపాసమయం మనల్ని దేవునిలో గొప్ప ఎత్తుకు నడిపించాలి, లోతైన అనుభవాలకు నడిపించాలి. దేవుని రాజ్యం కోసం ఆయన కృప మనల్ని సమర్పణలోను క్రమశిక్షణలోను త్యాగంలోను ఉన్నతమైన స్థాయిల్లోకి నడిపించాలి. దేవుడెంత అధికంగా మన కనుగ్రహిస్తుంటే మనల్ని మనం అంత అధికంగా బలిపీఠం మీద అర్పించుకోవాలి.

# ఇవ్వబడినదాన్ని కాపాడుకోండి

కృపను కాపాడుకోవాలి. దేవుడు మనకు అప్పగించినవాటిని మనం కాపాడుకోవాలి. దేవుడు మనకు అప్పగించినవాటిని మనకు అపాయకరంగా మార్చడానికి శత్రువు వెన్నంటే ఉన్నాడు. శత్రువు దొంగిలిస్తాడు, చంపుతాడు, నాశనం చేస్తాడు. దావీదు గొప్ప విజయాలు సాధించిన తర్వాత, కొంత అలసత్వం చూపించాడు, ఇది అతణ్ణి బత్షెబతో పాపంలోకి నడిపించింది. కాబట్టి దేవుడు మనమీద కుమ్మరించిన కృప విషయంలో మనం నిరంతరమూ అప్రమత్తంగా ఉండి కాపాడుకోవాలి.

సాధారణంగా, కృప పలురకాల మనుషుల్ని మన వైపు ఆకర్షిస్తుంది. అందరూ మంచి ఉద్దేశాలతోనే మనల్ని సమీపిస్తారని చెప్పలేము. అనేకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం మనల్ని వాడుకోడానికి చూడవచ్చు. కృపాకాలాల్లో మీ "భాగస్వామ్యాలు" మరియు "సంబంధాలు" విషయంలో జాగ్రత్తగా ఉండండి, ఇవి శుద్ధమైనవిగా పవిత్రమైనవిగా ఉండేలా చూడండి. ఎక్కడా రాజీపడవద్దు, ఎల్లప్పుడూ వెలుగులోనే నడవండి. దేవుని వాక్యంపట్ల హృదయశుద్ధిలేని వారి ఉద్దేశాలకు, వారి నడవడికి దూరంగా ఉండండి.

## మరుసటి తరాలకు అందించండి

కృపపట్ల మంచి గృహనిర్వాహకత్వం చూపిస్తూ దాన్ని వారసత్వంగా మరుసటి తరాలకు అందించండి. మన తర్వాత వచ్చేవారికి కృపగురించి బోధిస్తూ, దేవుని దయాళుత్వంపట్ల మంచి గృహనిర్వాహకులుగా ఎలా ఉండాలో బోధిస్తూ వారు దైవకృపను అనుభవించే స్థితిలో మనం వారినుంచాలి. మనం దైవకృప ననుభవిస్తూ తదుపరి తరాలు కృపలో ఎలా నడవాలో అర్థం చేసుకోడానికి సహాయపడడంలో మనం విఫలమైనట్లయితే – మనం పొందినవన్నీ వ్యర్థమవుతాయి, క్షీణించిపోతాయి. ఏదేమైనా, దైవకృపలో ఎలా నడవాలో తదుపరి తరాలకు తర్ఫీదు నిచ్చినట్లయితే మనతో ప్రారంభమైనది నిరంతరమూ వృద్ధిచెందుతూ విస్తరిస్తూ రాబోయే తరాల్లో దేవుని ఉద్దేశాల్ని ముందుకు తీసుకొని వెళ్లగలుగుతాము.

# ఆల్ పీపుల్స్ చర్చ్‌తో భాగస్వాములు కండి

ఆల్ పీపుల్స్ చర్చ్ ఒక స్థానిక సంఘంగా తన పరిధిని మించి ఇండియా అంతటా, ముఖ్యంగా ఉత్తర ఇండియా వరకు తన పరిచర్యను జరిగిస్తున్నది. మా ప్రత్యేక దృష్టి (ఎ) నాయకులను బలోపేతం చేయడం, (బి) సంఘాల్లోని యువతను పరిచర్యకు సిద్ధపరచడం, (సి) క్రీస్తు శరీరమైన సంఘాన్ని వృద్ధిపరచడం. యౌవనస్తుల కోసం అనేక శిక్షణా సెమినార్లు, క్రైస్తవ నాయకుల కాన్ఫరెన్సులు సంవత్సరం అంతటా జరిగిస్తుంటాము. అవే కాక, విశ్వాసులను వాక్యంలో, ఆత్మలో బలోపేతం చేయాలనే లక్ష్యంతో వేల సంఖ్యలో మా ప్రచురణలు ఇంగ్లీషులో, ఇతర భారతీయ ప్రాంతీయ భాషల్లో ఉచితంగా పంపిణీ చేస్తున్నాము.

ఒకేసారి లేక ప్రతి నెలా క్రమంగా కొంత కానుక పంపించడం ద్వారా మాతో ఆర్థికంగా భాగస్వాములు కావలసిందిగా మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. మన దేశంలో జరుగుతున్న ఈ గొప్ప పరిచర్యకు సహాయంగా మీరు పంపే కానుక ఎంత అయినా కృతజ్ఞతతో స్వీకరించ బడుతుంది.

మీరు మీ కానుకని చెక్కు ద్వారా లేక బ్యాంక్ డ్రాఫ్ట్ ద్వారా, “ఆల్ పీపుల్స్ చర్చ్, బెంగళూరు” పేరున మా ఆఫీసు అడ్రసుకు పంపించవచ్చు. లేక నేరుగా బ్యాంక్ ట్రాన్స్‌ఫర్ ద్వారా మా బ్యాంక్ ఎక్కౌంట్‌లో జమ చేయవచ్చు.

Account Name: All Peoples Church
Account Number: 0057213809
IFSC Code: CITI0000004
Bank: Citibank N.A., No. 5, M.G. Road, Bengaluru, Karnataka 560001

*గమనిక: ఇండియాలోని బ్యాంక్ ఎక్కౌంట్‌ల ద్వారా పంపే కానుకలను మాత్రమే ఆల్ పీపుల్స్ చర్చ్ స్వీకరించగలదు. మీరు మీ కానుక పంపేటప్పుడు మీకిష్టమైతే ఎపిసి పరిచర్యలో ఏ విభాగంలో దానిని వాడాలని మీరు కోరుతున్నారో దానిని మాకు తెలియజేయవచ్చు. ఇతర వివరాల కోసం దయచేసి మా వెబ్‌సైట్ apcwo.org/give లో చూడవచ్చు.*

మీకు వీలైనప్పుడల్లా మాకోసం, మా పరిచర్య కోసం ప్రార్థించడం మరచిపోవద్దు.
మీకు మా కృతజ్ఞతలు, దేవుడు మిమ్మల్ని దీవించును గాక !

## FREE PUBLICATIONS

A Church in Revival*
A Real Place Called Heaven
A Time for Every Purpose
Ancient Landmarks*
Baptism in the Holy Spirit
Being Spiritually Minded and Earthly Wise
Biblical Attitude Towards Work
Breaking Personal and Generational Bondages
Change*
Code of Honor
Divine Favor*
Divine Order in the Citywide Church
Don’t Compromise Your Calling*
Don’t Lose Hope
Equipping the Saints
Foundations (Track 1)
Fulfilling God’s Purpose for Your Life
Giving Birth to the Purposes of God*
God Is a Good God
God’s Word—The Miracle Seed*
How to Help Your Pastor
Integrity
Kingdom Builders
Laying the Axe to the Root
Living Life Without Strife*
Marriage and Family
Ministering Healing and Deliverance
Offenses—Don’t Take Them
Open Heavens*
Our Redemption
Receiving God’s Guidance
Revivals, Visitations and Moves of God
Shhh! No Gossip!
Speak Your Faith *
The Conquest of the Mind
The Father’s Love
The House of God
The Kingdom of God
The Mighty Name of Jesus *
The Night Seasons of Life
The Power of Commitment*
The Presence of God
The Redemptive Heart of God
The Refiner’s Fire
The Spirit of Wisdom, Revelation and Power*
The Wonderful Benefits of speaking in Tongues
Timeless Principles for the Workplace
Understanding the Prophetic
Water Baptism
We Are Different*
Who We Are in Christ
Women in the Workplace
Work Its Original Design

PDF versions of all the above books are available for free download from our church website at **apcwo.org/books**. Many of these books are also available in other languages. To request your free copy of these books, please send an email to **bookrequest@apcwo.org**

*Available only as PDF

Also visit our church website for free Audio and Video sermons, Sermon notes (**apcwo.org/sermons**), and many other resources you can use.

# ఆల్ పీపుల్స్ చర్చ్ గురించి

ఆల్ పీపుల్స్ చర్చ్ (ఎపిసి)లో బెంగళూరు నగరంలో మేము ఉప్పుగా, వెలుగుగా ఉంటూ, ఇండియా దేశానికీ, ఇతర ప్రపంచ దేశాలకూ ఒక స్వరంగా పనిచేయాలని మా దర్శనం.

ఎపిసి లో సంపూర్ణమైన, రాజీపడని దేవుని వాక్యాన్ని పరిశుద్ధాత్మ అభిషేకం, నడిపింపు ద్వారా అందించాలన్నది మా దృఢమైన తీర్మానం. మధురమైన సంగీతం, సృజనాత్మకమైన బోధన, అత్యంత నైపుణ్యంతో కూడిన వాదనలు, సమకాలీన పరిచర్య విధానాలు, అత్యాధునిక సాంకేతిక నైపుణ్యం, ఇవేవీ దైవాభిషేకంతో, పరిశుద్ధాత్మ సూచనలతో, ఆశ్చర్యకార్యాలతో, సూచకక్రియలతో, పరిశుద్ధాత్మ వరాల కుమ్మరింపుతో (1కొరింథీ 2:4-5, హెబ్రీ 2:3-4) కూడిన వాక్య ప్రకటనకు ప్రత్యామ్నాయాలు కానేరవని మేము నమ్ముతున్నాము. మా ప్రధానాంశం యేసు ! మా వస్తువు దేవుని వాక్యం ! మా విధానం పరిశుద్ధాత్మ శక్తి ! మా భారం ప్రజలు ! మా గమ్యం క్రీస్తులోకి పరిపక్వత !

మా ప్రధాన కార్యాలయం బెంగళూరులో ఉంది. ఇండియాలోని ఇతర ప్రాంతాల్లో మా కార్యాలయాలు ఉన్నాయి. ఆల్ పీపుల్స్ చర్చ్బ్రాంచిలు ఎక్కడెక్కడ ఉన్నాయి అనే సమాచారం కోసం మా వెబ్సైట్ **www.apcwo.org/locations** . చూడండి, లేక **contact@apcwo.org**. కి ఒక ఇమెయిల్ పంపండి.

# నిన్ను ప్రేమిస్తున్న దేవుడు నీకు తెలుసా?

సుమారు 2000 సంవత్సరాలకు ముందు, దేవుడు ఈ లోకంలోకి ఒక మనిషిగా వచ్చాడు. ఆయన పేరు యేసు. ఆయన పరిపూర్ణంగా పాపరహిత జీవితాన్ని జీవించాడు. యేసు శరీరధారియైన దేవుడు కాబట్టి, ఆయన చెప్పినవన్నీ, చేసినవన్నీ మనకు దేవుణ్ణి బయలుపరిచాయి. ఆయన మాట్లాడిన మాటలు సాక్షాత్తు దేవునివే. ఆయన చేసిన పనులన్నీ దేవుని కార్యాలే. యేసు భూమిమీద అనేక అద్భుతాలు చేశాడు. ఆయన రోగులను, శ్రమలో ఉన్నవారిని బాగుచేశాడు. ఆయన గుడ్డివారి కన్నులు తెరిచాడు, చెవిటివారికి వినికిడినిచ్చాడు, కుంటివారిని నడిపించాడు, ప్రతి విధమైన వ్యాధిని, రోగాన్ని స్వస్థపరచాడు. కొద్ది రొట్టెలను అత్యధికంగా చేసి ఆకలితో ఉన్నవారిని అద్భుతంగా పోషించాడు, తుపానులను అణచాడు, ఇంకా అనేక అద్భుతకార్యాలు చేశాడు.

**ఈ కార్యాలన్నీ దేవుడు మంచి దేవుడనీ, ప్రజలు బాగుండాలని, సంపూర్ణులుగా, ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని కోరేవాడనీ బయల్పరుస్తున్నాయి. దేవుడు ప్రజల అవసరాలు తీర్చాలని కోరుతున్నాడు.**

కాబట్టి దేవుడు మానవునిగా మారి మన లోకంలోకి రావాలని ఎందుకు నిర్ణయించుకుంటాడు? యేసు ఎందుకు వచ్చాడు?

మనందరమూ పాపం చేసి, మనల్ని సృజించిన దేవుని యెదుట అంగీకృతం కాని పనులు చేశాము. పాపానికి పర్యవసానాలుంటాయి. పాపం దేవునికి మనకు మధ్య దాటలేని గొప్ప గోడలాగా ఉంది. పాపం దేవుని నుండి మనలను వేరుచేస్తుంది. మనలను సృష్టించిన వానిని ఎరుగకుండా, ఆయనతో అర్థవంతమైన అనుబంధంలో ఉండకుండా అడ్డుకుంటుంది పాపం. కాబట్టి మనలో అనేకులు ఈ ఖాళీని అనేకమైన వాటితో నింపుకోవడానికి ప్రయత్నిస్తుంటాం.

మన పాపానికి మరొక ఫలితం, దేవుని నుండి శాశ్వతంగా వేరుకావడం. దేవుని న్యాయస్థానంలో పాపానికి శిక్ష మరణం. మరణం అంటే దేవునితో నిత్యమూ వేరై నరకానికి వెళ్ళడం.

కాని శుభవార్త ఏమిటంటే, మనం పాపం నుండి విడిపించబడి దేవుని దగ్గరకు వెళ్ళగలం. “పాపము వలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసు నందు నిత్యజీవము” అని బైబిల్ చెబుతుంది (రోమా 6:23). తాను సిలువ మీద మరణించినప్పుడు, సర్వలోక పాపముల కోసం యేసు వెల చెల్లించాడు. మూడురోజుల తర్వాత ఆయన తిరిగి లేచినప్పుడు, తనను తాను సజీవునిగా అనేకులకు కనపరచుకొని, తిరిగి పరలోకానికి వెళ్ళాడు.

దేవుడు ప్రేమ, దయగల దేవుడు. ఏ ఒక్కరూ నరకంలో నశించిపోవడానికి ఆయన ఇష్టపడడు. అందుకే ఆయన వచ్చాడు. మానవ జాతికంతటికీ పాపం నుండి, దాని నిత్యశిక్ష నుండి విడుదల కోసం మార్గాన్ని

ఏర్పరచడానికి. ఆయన పాపులను రక్షించడానికి వచ్చాడు- నీవంటి, నావంటి వారిని పాపము నుండి, నిత్యమరణం నుండి విడిపించడానికి.

ఈ ఉచితమైన పాప క్షమాపణ పొందడానికి, మనం ఒక్క పనిచేస్తే చాలని బైబిల్ చెబుతుంది- ప్రభువైన యేసు క్రీస్తు సిలువపై చేసిన కార్యాన్ని స్వీకరించి, పూర్ణహృదయంతో ఆయనయందు విశ్వాసముంచడం.

**''ఆయన యందు విశ్వాసముంచు వాడెవడో వాడు ఆయన నామము మూలముగా పాపక్షమాపణ పొందును'' (అపొ.కా. 10:43).**

**''యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల, నీవు రక్షింపబడుదువు'' (రోమా 10:9).**

నీవు కూడా ప్రభువైన యేసు క్రీస్తునందు విశ్వాసముంచితే, నీ పాపములకు క్షమాపణ, శుద్ధి పొందవచ్చు.

ప్రభువైన యేసు క్రీస్తులో, ఆయన నీ కోసం సిలువపై చేసిన కార్యంలో విశ్వాసముంచడానికి నిర్ణయం తీసుకోవడానికి సహాయపడే చిన్న ప్రార్థన కింద ఉంది. యేసు నీ కోసం చేసినదాన్ని నీవు స్వీకరించినట్లు ఒప్పుకోవడానికి, నీ పాపక్షమాపణ, పాపశుద్ధి పొందడానికి ఈ ప్రార్థన సహాయ పడుతుంది. ఈ ప్రార్థన కేవలం సూచనాత్మకం మాత్రమే. నీ సొంత మాటలలో కూడా నీవు ప్రార్థించవచ్చు.

*ప్రియమైన యేసు ప్రభువా, నీవు సిలువపై నాకోసం చేసిన కార్యాన్ని ఈ రోజు నేను అర్థం చేసుకున్నాను. నీవు నాకోసం మరణించావు, నీ ప్రశస్తమైన రక్తాన్ని నాకోసం చిందించి, నేను క్షమాపణ పొందేలా నా పాపాలకు పరిహారం చెల్లించావు. నీలో విశ్వాసముంచేవారు వారి పాపాలకు క్షమాపణ పొందుతారని బైబిల్ చెబుతుంది.*

*నేడు నీలో విశ్వాసముంచడానికి, నీవు సిలువపై నా పాపాల కోసం మరణించి, తిరిగి లేచావని నమ్మి నిన్ను స్వీకరించడానికి నేను నిర్ణయించుకుంటున్నాను. నా సత్క్రియల వల్ల నన్ను నేను రక్షించు కోలేను, మరొక మానవుడెవడూ నన్ను రక్షించలేడని నేనెరుగుదును. నా పాపాలకు క్షమాపణ నాకై నేను సంపాదించుకోలేను.*

*ఈ రోజు నీవు నా కోసం మరణించావనీ, నా పాపాలకు పరిహారం చెల్లించావనీ, మరణం గెలిచి తిరిగి లేచావనీ, నా హృదయంలో నమ్మి, నానోటితో ఒప్పుకుంటున్నాను, నీపై విశ్వాసంతో నా పాపాలకు క్షమాపణను, పాపశుద్ధిని స్వీకరిస్తున్నాను.*

*యేసూ, నీకు స్తోత్రాలు ! నిన్ను ప్రేమించడానికి, నిన్ను మరింతగా ఎరగడానికి, నీకు నమ్మకస్తునిగా జీవించడానికి నాకు సహాయం చేయి, ఆమేన్.*


## DOWNLOAD THE FREE APP!

*Search for*

"All Peoples Church Bangalore"
in the App or Google play stores.

Available on the App Store

ANDROID APP ON Google play







*A daily 5-minute video devotional.*
*A daily Bible reading and prayer guide.*
*5-minute Sermon summary.*
*Toolkit with Scriptures on various topics to build faith and information to share the Gospel.*
*Resources with sermons, sermon notes, TV programs, books, music and more.*

*IF YOU LOVE IT, TELL OTHERS ABOUT IT!*

# ఆల్ పీపుల్స్ చర్చ్
# బైబిల్ కాలేజీ & మినిస్ట్రీ ట్రెయినింగ్ సెంటర్

బైబిల్ కాలేజీ & మినిస్ట్రీ ట్రెయినింగ్ సెంటర్ (ఎపిసిబిసి), బెంగళూరు, ఇండియా ఆత్మనింపుదల, ఆత్మాభిషేకంతో కూడిన ఆచరణాత్మక శిక్షణను అందిస్తూ, విద్యార్థులను పరిశుద్ధాత్మ యొక్క అసామాన్యమైన శక్తితో, స్వచ్ఛమైన సిద్ధాంత ప్రాతిపదికతో, మేధోపరంగా ఉత్తేజితమైన దేవుని వాక్య పఠనంలో శిక్షణ నిస్తుంది. దైవ స్వభావనిర్మాణం, లోతైన దేవుని వాక్య బోధన, శక్తివంతమైన సూచనలు, ఆశ్చర్య కార్యాలు, సూచకక్రియలు - ఇవన్నీ ప్రభువుతో మనం కలిగి ఉండే సన్నిహిత సంబంధంలో నుండి ప్రవహిస్తాయని మేము నమ్ముతాము.

ఎపిసి బైబిల్ కాలేజీలో స్వచ్ఛమైన బోధన మాత్రమే కాక ఆచరణాత్మకమైన దేవుని ప్రేమను, పరిశుద్ధాత్మ అభిషేకం, ఆయన సన్నిధిని, దేవుని సహజాతీత కార్యాలను గురించి నొక్కి చెప్పబడతాయి. అనేకమంది యువతీ యువకులు ఇక్కడ శిక్షణ పొంది, తమ జీవితాలలో దేవుని పిలుపును సంపూర్తి చేయడానికి బయటికి పంపబడ్డారు.

**మేము అందించే కోర్సులు**

**సర్టిఫికెట్ ఇన్ థియాలజీ & క్రిస్టియన్ మినిస్ట్రీ (సి.టిహెచ్.) లో ఒక సంవత్సరం కోర్సు**
**డిప్లొమా ఇన్ థియాలజీ & క్రిస్టియన్ మినిస్ట్రీ (డి.టిహెచ్) లో రెండు సంవత్సరాల కోర్సు**
**బేచిలర్ ఇన్ థియాలజీ & క్రిస్టియన్ మినిస్ట్రీ (బి.టిహెచ్) లో మూడు సంవత్సరాల కోర్సు**

వారం అంతా సోమవారం నుండి శుక్రవారం వరకు ఉ. 9.00 నుండి మ. 1.00 వరకు క్లాసులు జరుగుతాయి. స్థానికంగా ఉండేవారు, వివిధ వృత్తుల్లో పనిచేస్తున్నవారు, గృహిణులు ఈ క్లాసులకు హాజరై ఆ తరవాత మ. 1.00 నుండి తమ పనులకు వెళ్లవచ్చు. ఇక్కడే నివాసం ఉండాలని కోరే యువతీ యువకులకు ప్రత్యేకమైన హాస్టల్ వసతి సౌకర్యం ఉంది. వారం దినాల్లో మధ్యాహ్నం 2 గం. నుండి 5 గం. వరకు విద్యార్థులు ఫీల్డ్ వర్క్‌లో, ప్రత్యేకమైన సెమినార్లు, ప్రార్థన, ఆరాధన సమయాల్లో పాల్గొనేలా కార్యక్రమం ఉంటుంది. బయటి నుండి వచ్చే విద్యార్థులకు మధ్యాహ్నం క్లాసులు ఐచ్ఛికం. వారాంతంలో ప్రతి విద్యార్థి ఆయా స్థానిక సంఘాల్లో పరిచర్య చేయడానికి ప్రోత్సాహం అందిస్తాం.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయడానికీ, కాలేజీ, కార్యక్రమాలు, ప్రవేశం విధి విధానాలు, బోధనా రుసుము మొదలైన వాటిని తెలుసుకోడానికీ, దరఖాస్తు ఫారం డౌన్‌లోడ్ చేసుకోడానికి మా వెబ్‌సైట్ ని దర్శించండి **apcbiblecollege.org**

ఎపిసి-బిసి నేషన్స్ అసోసియేషన్ ఫర్
థియలాజికల్ ఎక్రిడిటేషన్ (నాటా)
ద్వారా గుర్తింపు పొందినది

దేవుడు ప్రతి వ్యక్తినీ ప్రేమిస్తున్నాడు. ఆయన ఎవరి పట్లా పక్షపాతం చూపే దేవుడు కాదు. అయినప్పటికీ ఆయన మానవాళితో వ్యవహరించేటప్పుడు కొన్ని ప్రత్యక సమయాల్లో కొంతమంది వ్యక్తుల పైనా, వ్యక్తుల సమూహం పైనా వారి జీవితాల్లో ప్రత్యేక సందర్భాల్లో తన ప్రత్యేకమైన కనికరాన్ని చూపుతూ ఉండడం మనం గమనిస్తాం.

ఆయన కృప చూపినప్పుడు ఆ వ్యక్తి విషయంలో ప్రమేయం కల్పించుకొని అతనికి ప్రాబల్యాన్నిస్తాడు, ప్రజలకు ప్రదేశాలకు దగ్గర చేస్తాడు, అసాధారణమైన అవకాశాలనిస్తాడు, హెచ్చిస్తాడు, దైవికమైన సహాయాన్ని అందిస్తాడు. ఈ విశాలను తెలుసుకోవడం ద్వారా మనం కూడా అలాంటి దైవికమైన కృపను ఆయన నుండి పొందడానికి ఎదురు చూసేవారంగా ఉండాలని నా కోరిక.

ఆశిష్ రాయిచూర్

**All Peoples Church & World Outreach**
# 319, 2nd Floor, 7th Main, HRBR Layout,
2nd Block, Kalyan Nagar, Bangalore 560 043
Karnataka, INDIA

Phone: +91-80-25452617
Email: contact@apcwo.org
Website: apcwo.org